01ATP23F_01ATP23F.qxd 23-08-2024 PM 10:49 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 24 ఆగస్టు 2024 పేజీలు : 04

- పంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి శూన్యం
- ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు
- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసింది

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ , పాల్గొన్న ప్రజలు

పుట్లూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృ ద్ధిశాఖ ద్వారా గ్రామాలను మెరుగుపరిచేందుకు అద్భుతమైన కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిం దని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండంలోని కడవకల్లు గ్రామంలో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2019-2023 మధ్యకాలంలో ఉపాధి హామీ పథకం కింద 40,579 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని కానీ క్షేత్రస్థా యిలో ఎక్కడా చెప్పుకోదగ్గ ఫలితాలు కనిపించలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు, పంచా యతీ రాజ్‌శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు, వ్యవసాయ అనుబంధ పనులు ఉపాధి హామీ పథకంకింద చేపట్టి గ్రామాలు సస్యశ్యా మలంచేసే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఒకేసారి రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేయడం వాటిలో గ్రామాల్లో ఎలాంటి పనులు చేయాలో గుర్తించ డం గర్వించతగ్గ విషయమన్నారు. గ్రామసభలో సమస్యలను క్షుణ్ణంగా విన్న ఎమ్మెల్యే వాటిని పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశిస్తూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యోగానందరెడ్డి, సచివాలయం ఉద్యోగులు, నాయకులు బాలరంగయ్య, చెన్నారెడ్డి, వేణు, రామాంజి, గోవర్ధనరాజు, శ్రీనివాసులునాయుడు, నాగేశ్వ ర్‌రెడ్డి, ప్రసాద్‌నాయుడు, రవి, తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడు కలలు గన్న గ్రామస్వరాజ్యమే లక్ష్యం
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్తచెరువులోని గ్రామభలో మాట్లా డుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కొత్తచెరువులోని గ్రామభలో మాట్లా డుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సభల ద్వారా మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సాధించుకోవడమే తమ కూట మి ప్రభుత్వం మొక్క ముఖ్యలక్ష్యమని పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నా రు. శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు, బుక్క పట్నం, నల్లమాడ, ఓడిచెరువు మండలాల్లో నిర్వహించిన గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీమంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి, జనసేన, బిజెపి, టిడిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ గ్రామ సభల ద్వారా కలసికట్టుగా మన గ్రామాలను మనమే కలసికట్టుగా అభివృద్ధి చేసుకు ందామని పిలుపునిచ్చారు. దేశచరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఇలా ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించ అభివృద్ధి పనులు గుర్తించినదాఖలాలు లేవని, అది కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే సాధ్యమైందన్నారు. గత వైకాపా పాలనలో గ్రామాలను భ్రష్టుపట్టి ంచారని, మళ్ళీ గ్రామపంచాయతీలకు కూట మిప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపము ఖ్యమ ంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో పూర్వవైభవం రానుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీపథకం ద్వారా రైతుల పొలాల్లో అభివృద్ధి పనులను గుర్తించి కూలీలకు వందరోజుల పని కల్పించాలన్న మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇలాంటి అవకాశం కల్పించిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు అనుసం ధానం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఒప్పిస్తామన్నారు. ఈ గ్రామ సభల ద్వారా పార్టీలు, కులమతాలకు అతీతంగా అభివృ ద్ధి పనులు గుర్తిస్తామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి మంజూరైన నిధులు పక్కదారి పట్టడంమూలంగా గ్రామాభివృద్ధి కుంటుపడిందని, గత వైసిపి దుర్మార్గపు పాలనలో రాష్ట్రం 50 యేళ్ళు వెనక్కు వెళ్ళిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, భాజపానాయకులు పాల్గొన్నారు.

కస్తూరిభా పాఠశాలల తనిఖీ : బుక్కపట్నం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు విద్యార్థినులతో ముచ్చ టించి వారికి పలు పాఠ్యాంసాలను గురించి బోధనలు చేశారు. వారిసమస్యలు అడిగి తెలు సుకున్నారు. పాఠశాలలను ఉత్తీర్ణతలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిల పాలని విద్యార్థినులకు సూచించారు. తల్లిద ండ్రులు కన్న కలలను సాకా రం చేయాలని బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరో హించా లన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణలో కూడా ముందుకు సాగాల న్నారు. అనంరతం సిబ్బంది హాజరు పట్టిని, వంట గదిని పరిశీలిం చారు. పిల్లలకు పెడుతున్న మెనూ అడిగి తెలుసుకొని రుచిగా, శుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భ ంగా పాఠశాల ముందు ఉన్న మట్టి రోడ్డు చాలా ఇబ్బందికరంగా ఉందని, రోడ్డు వేయిం చాలని ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

జగన్ పాలనలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు..

- కనీసం గ్రామాలకు బ్లీచింగ్ పౌడర్‌కూడా ఇవ్వలేదు - గ్రామ సభల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు
- అనంతపురం రూరల్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ - గ్రామాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని పిలుపు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , వినతిపత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

జగన్ పాలనలో గ్రామాలకు నిధులివ్వక కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చూశామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జెఎన్‌టియు సమీపంలోని రూరల్ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు. మన పంచాయి తీ-మన సాధికారత పేరుతో సర్పంచు ఉదయ్ ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు టిసి.వరుణ్, జనసేన వీర మహిళ రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్‌కుమార్, ఇతర కూటమి నాయకులు, స్థానిక సర్పంచు, ప్రజలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. రూరల్ పంచాయితీ పరిధిలోని సమస్యల్ని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సమస్యల గురించి ఎక్కువగా వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. ఈ గ్రామ సభలు చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం ఎందుకు నిర్వహి స్తోందో తెలుసుకోవాలన్నారు.

కార్యక్రమానికి హాజరైన ప్రజలు

ముఖ్యమంత్రి మొదటి నుంచి గ్రామ స్వరాజ్యానికి పెద్ద పీట వేశారాన్నరు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1490 కోట్లు ఈ రెండు నెలల్లోనే విడుదల చేశారన్నారు. గత టిడిపి పాలనలో 25 వేల కిలోమీటర్లు సిసిరోడ్లు నిర్మించారని, కానీ జగన్ మాత్రం పనులు చేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వకుండా వేదించారన్నారు.

.గ్రామ స్వరాజ్యానికి పవన్ కళ్యాన్ శ్రీకారం చుట్టారు.. టిసి వరుణ్, పెండ్యాల శ్రీలత :

పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ ఆశయం గ్రామ స్వరాజ్యమని జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, పెండ్యాల శ్రీలత, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్‌కుమార్ అన్నారు. గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించాలని ఏక కాలంలో ఒకేసారి 13,326 గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామ అభివృద్ధికి పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహశీల్దారు హరికుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్, టిడిపి రాష్ట్ర నాయకులు సుధాకర్‌నాయుడు, గంగారామ్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకుమార్, టిడిపి రాష్ట్ర నాయకులు సుధాకర్‌నాయుడు, గంగారామ్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శిలు జయరాంనాయుడు, రాయల్ మురళీ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సరిపూటి రమణ, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం రెడ్డి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, టిడిపి సీనియర్ నాయకుడు నారాయణస్వామి యాదవ్, వెంకటేశ్వరరెడ్డి, చేరుకుతోట పవన్‌కుమార్, సంబంధిత అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యం....ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో గ్రామపంచాయితీల అభివృద్ధిని జగన్ ప్రభుత్వం కుట్టు పరిచిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామదట్ల గ్రామంలో సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రంగనాయకులు అద్యక్షతన ఉపాధి హామీ పనుల గుర్తింపుపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లల్లో జగన్ ప్రభుత్వంలో హంగు, ఆర్భాటాలు తప్పా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలల్లోపే పంచాయితీల అభివృద్ధికి రూ.990కోట్లు 15వ ఆర్థిక సంవత్సరం నిధులను పంచాయితీల్లో జమ చేసిందన్నారు. అదే విధంగా జలజీవన్ మిషన్ క్రింద రూ.550కోట్లు మొత్తం రూ.1540కోట్లను గ్రామ పంచాయితీల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిధులను జమా చేశారన్నారు. 2014-19కాలంలో రాష్ట్రంలో 25వేలు ఎల్‌ఈడి బల్బులు, 10వేల కిలోమీటర్ల సిసిరోడ్లను వేశామన్నారు. అనంతరం గ్రామంలో సిసిరోడ్లు నిర్మించాలని, మహిళా సంఘం గ్రామమైఖ్య భవనం నిర్మించాలని, అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, ఎస్సీ కాలనీకి ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్లుఎస్ డిఈ శ్రీనివాసులు, హౌసింగ్ డిఈ రంగస్వామి, వాటర్‌షెడ్ పిఓ శ్రీవిద్య, మండల కన్వీనర్ హనుమంతు, తెలుగుదేశం నాయకులు బీమసేన రావు, జింకల గోవిందరెడ్డి, వీరేష్, నాగరాజు, సోమశేకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే...

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు
- నివాళులు అర్పించిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

టంగుటూరి ప్రకాశంపంతులు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, నృత్యం చేస్తున్న విద్యార్థినిలు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామం నుండి చదువుకుని న్యాయవాది వృత్తి చేపట్టి అనంతరం స్వరాజ్యం అనే దినపత్రిక తెలుగు, తమిళ సంచికల్లో ప్రజలకు సమాచారాన్ని చేరవేసేందుకు కృషి చేసి మద్రాసులో సైమన్ కమీషన్ బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని తుపాకి గుండుకు తన గుండెను ఎదురొడ్డి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం గర్జించి జగతిని జాగృతం చేసి యువతలో స్వాతంత్ర్య ఉద్యమకాంక్షను రగిలించిన త్యాగధనులన్నారు. ఆంధ్ర కేసరి బిరుదునిచ్చి గౌరవించిన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి జరుపుకోవడం గర్వించతగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో వెనుకబడిన కులాల వారికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని తద్వారా సమాజంలో వారు మెరుగైన స్థితికి చేరుకునేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా బిసి ప్రభుత్వ వసతి గృహం అనంతపురం వసతి గృహ నార్పల విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి ఇన్‌చార్జ్ కలెక్టర్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని సుభాషిని, కలెక్టరేట్ ఎఇ జి.మారుతి, డిఎపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి, విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెన్నానదికి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

చాగల్లు రిజర్వాయర్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్(పెద్దపప్పూరు), ఆగస్టు 23 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం చాగల్లు రిజర్వాయర్ నుండి శుక్రవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పెన్నానదికి నీటిని విడుదల చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రిజర్వాయర్ ఎగువ ప్రాంతం నుండి నీరు పెద్దఎత్తున రిజర్వాయర్‌కు చేరడంతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి రిజర్వాయర్ నుండి నీటిని దిగువ పెన్నానదికి వదిలారు. అనంతరం గంగమ్మతల్లికి జలహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పెద్దపప్పూరు మండల తేదేపా నాయకులు, కార్యకర్తలు, జె.సి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

స్టాప్‌లాగ్ గేట్ ఏర్పాటుతో మళ్లీ తుంగభద్ర భర్తీ
- డ్యాంకు కొనసాగుతున్న వరద.... 83 టీఎంసీల నీరు చేరిక

నిండుకుండలా తొణికిసలాడుతున్న తుంగభద్ర జలాశయం

బళ్లారి, ఆగస్టు23, ప్రభాతవార్త:

తుంగభద్ర డ్యాంకు తాత్కాలికంగా స్టాప్‌లాగ్ గేటును అమర్చి వారం రోజులు అవుతుండ ంగా జలాశయానికి నాలుగు అడుగు ల నీటిమట్టం చేరింది. ఈ వ్యవధి లో సుమారు 12 టీఎంసీల మేరకు నీటి సేకరణ జరిగింది. స్టాప్‌లాగ్ గేటు అమర్చిన నాటి నుంచి ఉత్తమ రీతిలో తుంగభద్ర జలాశయానికి ప్రతిరోజూ 30 వేలకు పైగా క్యూసె క్కుల నీరు వస్తుండగా, శనివారం కూడా 36 వేలకు పైగా క్యూసెక్కు ల నీరువచ్చి చేరింది. డ్యాం ప్రస్తుత నీటిమట్టం 1627.01 అడుగులకు చేరుకుంది. గరిష్టనీటిమట్టం 1633 అడుగులు కాగా, డ్యాం గరిష్ట నీటి సామర్థ్యం 105.75 టీఎంసీలు ఉండగా, జలాశయంలో ప్రస్తుతం 83.24 టీఎంసీల నీరు సేకరణ జరిగింది. తుంగభద్ర జలాశయానికి అనుబంధంగా ఉన్న హెచ్‌ఎల్‌సీ, ఎల్‌ఎల్‌సీ, రైట్ బ్యాంక్ కెనాల్, విజయనగర కాలువలగుండా ప్రతిరోజూ 9 వేల క్యూసెక్కుల నీరు ఔట్ ఫ్లోగా ఉంది. డ్యాం గేట్లు పూర్తిగా బంద్ చేయడంతో నదికి నీరు విడుదల ఆపేశారు.

టంగుటూరి ఆశయస్ఫూర్తితో ప్రతి ఒక్కరూ అభివృద్ధికి పాటుపడాలి
- జిల్లా కలెక్టర్‌టి.ఎస్.చేతన్

టంగుటూరి ప్రకాశం పంతులుచిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 23,ప్రభాతవార్త ప్రతినిధి:

ఆంధ్రకేసరి టంగుటూరుప్రకాశం పంతులు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, 1953 అక్టోబర్ 1వ తేదిన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పడినప్పుడు తొలిముఖ్యమంత్రిగా టంగుటూరు ప్రకాశం పంతులు నియమి తులయ్యారని, ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు అమలు చేశారని కొనియా డారు. ముఖ్యంగా తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, కృష్ణానదిపై బ్యారేజీ నిర్మాణం వీటిలో ప్రముఖమైనవన్నారు. నిస్వార్థంతో దేశ స్వాతం త్ర్యానికి, రాష్ట్ర అభివృద్ధికిపాటు పడిన ప్రకాశం పంతులు జీవితం నేటి యువతరానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ భాగ్యరేఖ, బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, సిపిఓ విజయ్‌కుమార్, డ్వామా పిడి విజయేం ద్రప్ర సాద్, క్రీడా సాది కార స ంస్థ అధికారి ఉదయ్ భాస్క ర్, మున్సిపల్ చైర్మన్ ఓబుళ పతి, ఎంపిపి రమణా రెడ్డి, సోమిశెట్టి సరళ తదత రులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ధనుశ్రీ, నిత్య శ్రీ, నిషిత అనే విద్యార్థులు టం గుటూరి ప్రకాశం పంతులు జీవి త చరిత్రను వివరించారు.

ప్రణాళికాబద్ధంగా గ్రామాల్లో అభివృద్ధి....

డి.హీరేహాళ్, ఆగస్టు 23 ప్రభాతవార్త:

ఓబుళాపురంలో గ్రామస్థులతో కలిసి రహదారిని పరిశీలిస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామాల్లో సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికల సిద్ధం చేయడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రఘు నాథ్, తహసీల్దార్ అనిల్ కుమార్‌లు పేర్కొన్నారు. శుక్ర వారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని 16పంచాయితీల్లో గ్రామ ప్రజలు, అధికార పార్టీ నాయ కులు, సచివాలయ సిబ్బంది తదితరులతో కలిసి గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభల్లో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో సిసి రోడ్లు, మురికి నీటి కాలువలు, వీధి దీపాలు, ఉపాధి హామీ పనులు గుర్తింపు, పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ల పెంపకంతో రైతులకు ప్రత్యామ్నయ ఆదాయం పెంపొందించడం కోసం ప్రభుత్వం దృష్టికి సారించిందని వారు గ్రామసభల్లో వివరించారు. కల్యం గ్రామసభలో తెదేపా నాయకుడు తిప్పేస్వామి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి పడకేసిందని, ప్రస్తుతం తెదేపా ప్రభుత్వ పాలనలో రెండు నెలలకే తమ అధినేత సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి, ఉపాధి కల్పనకు బాటలు వేశారని, ఇదే కదా విజన్ ఉన్న నాయకుడి పాలనని ఆయన తెలిపారు. ఇక గ్రామాలోన్ల మట్టి రోడ్లు కనిపించవని, అన్ని సిసిరోడ్లలేనని వీధుల్లో రాత్రి వేళ్లలోన్ల వెలుగులు నింపేందుకు వీధి దీపాలు లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం, డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ నాంది ఫలికారని, ఇది ఎంతో సంతోషదాయకమని ఆయన ఆనందం వెల్లిబుచ్చారు. ఈ గ్రామసభల్లో ఉపాధి హామీ, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న తెదేపా నాయకుడు తిప్పేస్వామి....

టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం

కళ్యాణదుర్గం, ఆగస్టు 23 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు దేశానికి,రాష్ట్రానికి ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని, భావితరాలకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం చల్లా కాంప్లెక్సులో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో వక్తలు ప్రసంగిస్తూ టంగుటూరిది విలక్షమైన శైలని, బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి పోరాటం సాగించారని అన్నారు. అయన దేశభక్తి స్ఫూర్తిని నేటి యువత అదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవా అవార్డు గ్రహీత కిశోర్‌కుమార్, చల్లారాజశేఖర్‌చౌదరి,విశ్రాంత అంగ్లోపన్యాసకులు మల్లికార్జున, జర్నలిస్టు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగ ప్రసాద్, ఉపాధ్యాయులు విజయకృష్ణ, బిఎస్ఎన్ఎల్ నారాయణ,భగవాన్‌దాస్,స్ఫూర్తి నరసింహులు, గోవిందు, రమణ తదితరులు పాల్గొన్నారు.

మాగ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కుందుర్పి, ఆగస్టు 23 ప్రభాతవార్త

గ్రామ సభలో అర్జీ అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాలు గురించి గ్రామ ప్రజలకు తెలియబరుస్తున్న కుందుర్పి ఎంపిడిఓ, మండల తహశీల్దార్ శ్రీనివాసులు ప్రజలకు ఉపాధిమామీ పథకాల గురించి తెలియజేశశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిహామీ పథకాన్ని పారదర్శకంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2024 సంవత్సరం 25వరకు ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టబోయే ఉపాధి పనులను తీర్మానాల కోసం ఏది 23 తేదిన శుక్రవారం గ్రామ ప్రజలకు గ్రామ అభివృద్ధి కోసం, ఉపాధిహామీ పథకం గురించి అధికారులు కుందుర్పి ఎంపిడిఓ, తహశీల్దారు శ్రీనివాసులు ప్రజలకు పథకాల గురించి గ్రామ సభలో తెలిపారు. 23వ తేదిన జరిగిన గ్రామ సభలో తహశీల్దార్ శ్రీనివాసులకు ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కుందుర్పి ఓబయ్య వినతిపత్రం అందించారు. అయ్యా మా కుందుర్పి నువ్వు ఫాదర్ ఎస్సీ కాలనీలో సిసి రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీలు, వాటర్ ట్యాంక్ నిర్మించాలని, కుందుర్పి గ్రామంలో ఉన్న దళితులకు ఇండ్లు స్థలాల కోసం ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. కుందుర్పి ఎస్సీ కాలనీలో వెలిసిన ఉన్న పురాతనమైన దేవాలయాలు తిమ్మప్ప స్వామి, కదిరి నరసింహస్వామి దేవాలయమునకు కాంపౌండ్ వాల్, మంజూరు చేయానలి పే అధికారాన్ని కోరుతున్నామని వేడుకున్నారు.

ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన...

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం...

గుమ్మఘట్ట, ఆగస్టు 23 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వెలుగు కార్యాయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంద్రణ సంస్థ, యాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ,రాయదుర్గం పిహెచ్‌సి డాక్టర్ బాలాజీ నాయక్, ఎల్‌టి పిహెచ్‌సి స్టాఫ్, రెవిన్యూ, విఆర్ఓ ముకుంద, వెలుగు అధికారి కులశేకర్, మహిళా పొదుపు సంఘం సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ విభాగం ఆధ్వర్యంలో మీకు తెలుసా ఎచ్ఐవి-ఎయిడ్స్ పోస్టర్లను విడుదల చేశారు. అలాగే మండల ఆల్ ప్రెసిడెంట్, సెక్రటరీ, లీడర్స్ తదితరులకు హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, టిబి పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి-ఎయిడ్‌సన వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపులేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ఐవి, ఎయిడ్, క్షయ వ్యాధి, సంధం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గురించి, కండోమ్ యెక్క ఉపయోగం, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మేనేజర్ నీలకంత, అకౌంటెంట్ లోకేష్, డాక్టర్ బాలాజీనాయక్, ఎల్‌టి మాధవరెడ్డి, ఫార్మసి సిస్టర్ మాణిమాల, ఎఫ్ఎన్ఓ , సూపర్‌వైజర్, రెవెన్యూ, విఆర్ఓ ముకుంద, వెలుగు సిసిలు కులశేకర్, స్పిందు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్‌పిని కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్

లేపాక్షి, ఆగస్టు 23 ప్రభాతవార్త

జిల్లా ఎస్‌పికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న ఆలయ చైర్మన్

జిల్లా ఎస్‌పి రత్నను శుక్రవారం లేపాక్షి దుర్గ, వీరభద్రస్వామి దేవాలయం చైర్మన్ కరణం రామానందన్ పుట్టపర్తిలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన లేపాక్షి ఆలయాన్ని సందర్శించాలని ఎస్‌పిని కోరారు. అదేవిధంగా లేపాక్షి ఆయానికి విచ్చేసే పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు సిబ్బంది ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎస్‌పి తాను త్వరలోనే లేపాక్షి ఆలయానికి వస్తానని తెలిపారు. ఆలయ భద్రత కోసం తన సహాయ సహకారాలు వుంటాయని ఎస్‌పి తెలిపినట్లు ఆలయ చైర్మన్ పేర్కొన్నారు.

హాస్టల్‌ను ఆకస్మిక తనికీచేసిన షోసియల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ దామోదర్

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 23 ప్రభాతవార్త,

విధ్యార్థులతో మాట్లాడుతున్న షోసియల్ వెల్‌ఫర్ అఫీసర్

మండలకేంద్రంలోని గవర్నమెంట్ సోసియల్ వెల్‌ఫర్ బాలుర వసతీగృహంను శుక్రవారం సోసియల్ వెల్‌ఫేర్ అఫీసర్ దామోదర్ ఆకస్మిక తనికీ నిర్వహించారు. హాస్టల్‌లోని విధ్యార్థులతో మాట్లాడిన అనంతరం విధ్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకొన్నారు.అనంతరం విధ్యార్థులకు హాస్టల్‌లో వసతులను విధ్యార్థులను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం వార్డెన్ శ్రీనివాసులుతో కలిసి వసతులను పరిశీలించారు.

విద్యార్థులకు యూనిఫారంలు పంపిణీ...

గుమ్మఘట్ట, ఆగస్టు 23 ప్రభాతవార్త:

విద్యార్థులకు యూనిఫారం,పుస్తకాలు అందిస్తున్న ఉపాధ్యాయులు

మండల పరిధిలోని తాళ్లకెర గ్రామంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయు లు చందనాయుడు, విద్యాకమిటి ఛైర్మెన్ రామకృష్ణల ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫారంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న యూనిఫారంలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సిద్దేశ్వర, వరలక్ష్మి, స్వరూప, గ్రామపెద్దలు కె. సత్యనారాయణరెడ్డి నల్లఓబులేసు, బి.పాలయ్య, బెస్త వెంకటేష్, వియం.వీరభద్ర, బోయ మారెన్న, గొల్ల ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దేశం ప్రభుత్వంలో గ్రామసభ ద్వారా పంచాయితీల మహర్ధశ....

గుమ్మఘట్ట, ఆగస్టు 23 ప్రభాతవార్త:

తాళ్లకెర గ్రామంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి చిన్నకృష్ణ...

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామాల అభివృద్ధికి ఎంతో చిద్దశుద్ధితో పని చేస్తున్నాడని, తెలుగు దేశం ప్రభుత్వంలోనే గ్రామసభల ద్వారా పంచాయితీలకు మహర్ధశ వచ్చిందని టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని తాళ్లకెర గ్రామంలో స్వర్ణగ్రామ పంచాయితీ గ్రామసభలు సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. అలాగే మండలంలోని గోనబావి గ్రామంలో ఎన్ఆర్‌జిఈఎస్ పథకం ద్వారా పంచాయితీ మన సాధికారత గ్రామభను ప్రత్యేక అధికారి నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిన్నకృష్ణ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ కోసం ప్రతి పంచాయితీకి నిధులు విడుదల చేసి దేశభక్తిని చాటుకున్నారన్నారు. ఏక కాలంలో ఇన్ని గ్రామసభలు నిర్వహించడం దేశ చరిత్రలో ఇదే తొలిసారని, అధికారులు అర్హులైన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు. ఆయా గ్రామాల అవసరాలకు తగ్గట్టుగా పనులను గుర్తించి అభివృద్ధి దిశగా పయనించాలని, కూలీలు ఆర్థిక స్వలంబన పొందాలని అభిలాషించారు. ఇంతటటి బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, ఉప ముఖ్యమంత్రఇ పవన్‌కళ్యాణ్‌కి, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు పలు శాఖల సంబంధించిన సమస్యలను ఆర్జీల ద్వారా సీన్వకరించి త్వరగా పలు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయం అధికారులు, గ్రామస్థులు, ప్రజలు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే గోనబావి గ్రామంలో జరిగిన గ్రామసభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సి.రాజేష్, మిద్దింటి దానవవేంద్రప్ప, రుద్రప్ప, నీరుగంటి దొనప్ప, కురుబ పరమేశప్ప, తిప్పేస్వామి, సచివాలయ సిబ్బంది మరియు డిఏ శోభ, డబ్లుఏ మల్లికార్జున, పీల్డ్ అసిస్టెంట్ శీన, మేట్లు మరియు మాజీ వైస్ ఎంపిపి కుమారుడు వడ్డే హనుమంతప్ప, ఆర్ఎంపి డాక్టర్ మల్లికార్జున, వార్డ్ నెంబర్లు అన్వర్‌బాష, పెన్నప్ప, నాయకులు శివన్న, మారెన్న, హనుమన్న, రాము, ఈరన్న, బి.ఆనంద్, పి.గురుస్వామి, రమేష్, మాందేష్, మల్లేష్, పెన్నప్ప, ప్రసాద్ ,ఉపాధి కూలీలు, మహిళ కూలీలు నరసమ్మ, పద్మక్క, లక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటి ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ

గుత్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త

విద్యార్థులు ర్యాలీ చేస్తున్న దృశ్యం

కొలకొత్తాలో వైద్యురాలిపై అత్యాచారం చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్డీటి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌సర్కిల్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. వైద్యురాలి పట్ల అమానుషంగా ప్రవర్తించిన వారిని ఉరి తీయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐద్వా ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలల వసతి గృహంలో మహిళలు కొవ్వొత్తులు వెలిగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటిఎల్ నారాయణ, ఆద్వా కన్వీనర్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు గండి

ముద్దినాయనపల్లి చెరువుకు గండిపడి నీరు వృథాగా పెన్నానది వైపు పరుగుపెడుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 23 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం కరువుకు నిలయమని పేరుంది. వర్షాలు రాకపోవడంతో కరువుకు శాశ్వత పరిష్కారం లేక రైతులు వర్షం కురవాలని దేవుళ్లకు పూజలు చేసి, బొడ్రాయిలకు జలాభిషేకాలు చేస్తుంటారు. రైతులు విజ్ఞప్తులు విన్నాడో ఏమో గాని ఐదు రోజులుగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. అయితే చాలా గ్రామాల్లో చెరువులు, కుంటలు జలకళతో కళకళలాడుతున్నాయి. అయితే చాలా చోట్ల కల్వర్టులు,రహదారులు కోట్టుకుపోయి అంధోళనలు కల్గిస్తున్నాయి. కళ్యాణదుర్గం ప్రాంతంలోని పెద్ద చెరువుల్లో ఒకటైన ముద్దినాయనపల్లి చెరువుకు ఎలుకలు బొరియల్లో నుండి నీరు ప్రవహించడంతో పెద్దఎత్తున గండి పడి చెరువులోని నీరు పెన్నానది వైపు వెళుతూండటంతో చెరువుకు నీరు వచ్చిందన్న అనందాన్ని నీరుగార్చిందని రైతులు, గ్రామప్రజలు వాపోతున్నారు. ఈ చెరువే కాదు చాలా గ్రామాల్లో చెరువులు, కుంటలు తెగిపోయి నీరు వృథాగా వెళ్లి పోతోంది, వర్షాలు కురవని రోజులుల్లో నీటిపారుదల శాఖ అధికారులు తగిన మరమ్మతులు చేయక నిర్లక్ష్యం చేయడం వల్లే వర్షాలు కురిసిన సందర్భాల్లో చెరువులు నిండుతున్నా,గండ్లు కారణంగా నీరు వృథాగా బయటకు వెళ్లిపోతోందని, దీనివల్ల వర్షాలు కురిసిన అనందం అవిరైపోతోందని రైతులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకుని వెంటనే తాత్కాలికంగానైనా చెరువులు, కుంటల్లోని నీటిని కట్టడి చేసేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామస్వరాజ్యపాలనయే ప్రభుత్వ లక్ష్యం

గుత్తి, ఆగస్టు 23 ప్రభాతవార్త

సమావేశంలో జిల్లా అధ్యక్షులు శివ మాట్లాడుతున్న దృశ్యం

దేశ ఆర్థిక ప్రగతికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాలను ఆర్థికంగా సుస్థిర పరిచేందు కు గ్రామ స్వరాజ్య పాలనయే లక్ష్యంగా ఎన్‌డిఎ కూటమి ముందుకు వెళుతోందని టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణలు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 24 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఆయా గ్రామసర్పంచులు, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బసినేపల్లిలో గ్రామసర్పంచు మహబూబీ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో 87 పనులు గుర్తించి గ్రామాల్లో శాశ్వతంగా అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తామన్నారు. కూలీలకు పని దినాలు కల్పిస్తూ గ్రామాల్లో సుస్థిర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి వుందని వారు స్పష్టం చేశారు. కేంద్రం మంజూరు చేసిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించడంతో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమై సర్పంచులు అలంకార ప్రాయంగా మిగిలారన్నారు. ప్రస్తుతం ప్రతి అభివృద్ధి పని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టి ప్రజలకు సుస్థిరపాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రాజీవ్‌రెడ్డి, మహమ్మద్‌వలి, రంగారెడ్డి, షరీఫ్, రవితేజ నారాయణస్వామి, టిడిపి కన్వీనర్ బద్రివలి, నాయకులు ఎల్‌కె చౌదరి, జక్కలచెరువున ప్రతాప్, చికెన్ శీనా, ఆర్ఎస్ రాజా, జిఆర్‌పి వాసు, కోనంకి కృష్ణ, నగదాని సత్య, తదితరులు పాల్గొన్నారు.

రోగుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తప్పవు

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిసిహెచ్ఓ పాల్ రవికుమార్...

రాయదుర్గం, ఆగస్టు 23 ప్రభాతవార్త:

రికార్డులను పరిశీలిస్తున్న డిసిహెచ్ఓ పాల్ రవికుమార్...

ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే చర్యలు తీసుకుంటామని డిసిహెచ్ఓ పాల్ రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వా సుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఓ పాల్ రవికుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు నిర్వహించాల్సిన వైద్యంను సెక్యూరిటి గార్డులే నిర్వహిస్తున్నారన్న విషయం పై ఆయన విచారణ నిర్వహించామన్నారు. వవైద్యశాలలో ఉన్న రోగిని విచారించి రోగులకు రావాల్సిన మందులు ఇవ్వడంలో కూడా సంబంధిత అదికారులు నిర్లక్ష్యంగా వహిస్తున్నారని స్వయానా డిసిహెచ్ఎస్ గారే పరిశీలించి వైద్యులను ఇలాంటి తప్పిదాలు పునరవృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. విచారణలో సెక్యూరిటి గార్డ్ విధులకు రాకపోవడం సరైన సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పి. మాధవికి ఆదేశించారు. వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యశాలలో వైద్యులు సక్రమంగా విధులు నిర్వహించకుండా ప్రైవేట్ వైద్యశాలలకే పరిమితమై నిర్లక్ష్యంగా ప్రవరిస్తున్నారని, సిపిఐ, రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ప్రజలు ప్రజా సంఘాల నాయకులు బహిరంగంగా డిసిహెచ్ఓకు ఆరోపించారు. సరైన సమయంలో వైద్యం నిర్వహించకపోవడం చిన్న చిన్న రోగులను చూడకుండా బళ్లారి, అనంతపురం పట్టణాలకు పంపించడం చాలా బాధాకరమని సిపిఐ నాయకులు ఆయన వద్ద ఆరోపించారు. ప్రైవేట్ ఆంబులెన్స్, ప్రైవేట్ వ్యక్తులతో డాక్టర్లు కుమ్మక్కై కమీషన్లకు కక్కుర్తిపడి రోగులకు వైద్యం నిర్వహించడంలో అలసత్వం వహిస్తున్నారని ప్రజలు డిసిహెచ్ఓకు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 9గంటల నుండి సాయంకాలం 4గంటల వరకు వైద్యం నిర్వహించాల్సిన డాక్టర్లు ఉదయం 7గంటల నుండి 10 గంటల వరకు ప్రైవేట్ క్లినిక్‌లలో వైద్యం నిర్వహించి ప్రభుత్వ వైద్యశాలలకు వస్తున్నారని, రోగులు బహిరంగంగా ఆరోపించారు. ప్రజా వైద్యశాలలో జిల్లా వైద్యాధికారి వైద్యులను విచారించగా సెక్యూరిటి గార్డులే నిర్వహించిన విషయం వాస్తవమేనని ప్రైవేట్ క్లినిక్లలో వైద్యం నిర్వహించడం వాస్తవమేనన్నారు. ప్రైవేట్ ఆంబులెన్సులలో కుమ్మకై చిన్న చిన్న రోగులను బళ్లారి, అనంతపురం నగరాలకు పంపించడం విషయం విచారణలో కూడా వాస్తమేనని ఈ విషయాలపై విచారించి బాధ్యులపై రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ వైద్య అధికారులకు ఫిర్యాదు చేస్తామని సూచించారు.

డిసిహెచ్ఓ ముందు ఆసుపత్రిలో సిరసన చేస్తున్న ప్రజాసంఘాలు...

గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 23 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న కన్వినర్

గ్రామాల అభివృద్ధి తెలుగుదేశంపార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం అని కన్వినర్ శ్రీరాములు లన్నారు.మండల వ్యాప్తంగా గ్రామీణాభివృద్ధిపై శుక్రవారం ఒకేరోజు 16 పంఛాయితీలలో గ్రామాభివృద్ధికి గ్రామసభలు నిర్వహించిన కార్యక్రమంలో కన్వినర్ శ్రీరాములు బ్రహ్మసముద్రంలో జరిగే గ్రామసభకు హాజరై మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి బాటలు వేసేకార్యక్రమంలో భాగంగా ముందడుగు పడిందని అన్నారు గత ప్రభుత్వం పంఛాయితీలకు నిధులు మంజూరుచేసినట్టేచేసి లాక్కొనిందని అన్నారు సర్పంచ్‌లకు అభివృద్ధిచేయాలంటే డబ్బులులేక గ్రామాలలో చిన్నచిన్న పనులు చేపట్టాలంటే అప్పులుచేసే పరిస్థితిని తీసుకొచ్చిందనా అన్నారు.15 ఫైనాన్స్ కింద పంచాయితీలకు తెలుగుదేశం ప్రభుత్వం 1452 కోట్లు విడుదల చేసిందని అన్నారు.గ్రామాలలో అవసరమైన పనులు ఉపాధిహామి ద్వారా అనేక పథకాలు అమలు చేయాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమం గ్రామసభలో ప్రజలు తమకు అవసరమైన పనులు గ్రామసభలో చర్చించాలని అన్నారు.అనంతరం జడ్‌పిటీసి ప్రభావతమ్మ మాట్లాడుతూ గ్రామాలలో మౌళికవసతుల కల్పనకు తెలుగుదేశంపార్టీ కట్టుబడి వుందని అన్నారు ప్రజలకు నీరు,రవాణా,విధ్యుత్,ఉపాధి కల్పన,రైతులకు అవసరమైన పరికరాలు అందించినప్పుడే గ్రామాలు పంఛాయితీలు బాగుపడతాయని అన్నారు.మండల వ్యాప్తంగా ఎంపిడిఓ దాసానాయక్ అధ్వర్యంలో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు ప్రతి గ్రామంలో నిర్వహించారు.మండంలోని సంతేకొండాపురం పంఛాయితీలో సర్పంచ్ మల్లేల వనితమల్లికార్జున అధ్యక్షతన కన్వినర్ శ్రీరాములు,తెదేపా నాయకులు అధికారులు పంఛాయితీలకు నిధులు మంజూరు చేసినందుకు చంద్రబాబునాయుడు,పవన్‌కళ్యాణ్ చిత్రఫటాలకు పాలాభిశేకం చేశారు.

పాలాభిశేకం చేస్తున్న దృశ్యం

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి....

- బోరంపల్లి గ్రామసభలో కేంద్ర ప్రభుత్వ స్థాయి సమస్యను లేవనెత్తిన రైతులు - గ్రామంలో సిమెంటు రోడ్డు, తాగునీటి కుళాయిలు, డ్రైనేజీలు, పక్క గృహాలపై గ్రామస్తులు విజ్ఞప్తులు - బోరంపల్లి గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే సరేంద్రబాబు ప్రత్యేక దృష్టి

కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త:

గ్రామ సభలో ప్రసంగిస్తున్న హౌసింగ్ అధికారి లోకనాథ్ చౌదరి...

సమావేశంలో ప్రసంగిస్తున్న టిడిపి నాయకుడు మీసేవ బాబు

గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని చాలా సంవత్సరాల నుండి రైతులు డిమాండ్ చేస్తున్నారని, ఆ పథకం ఇప్పటికి నెరవేరలేదని పలు రైతులు గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ పనులకు కూలీలు రాకపోవడంతో భూములు బీడులుగా మారుతున్నాయని పంటలు పండించడానికి తీవ్ర అసౌకర్యంగా ఉందని రైతులు వాపోయారు. శుక్రవారం మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో సర్పంచ్ శోభరాణి అద్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఇంజనీరు లోకనాథ్ చౌదరి మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీటి సమస్యలు రోడ్లు నిర్మాణాలు, పక్కా గృహాలు లాంటి ముఖ

03ATP23_03ATP23.qxd 23-08-2024 PM 11:28 Page 1

ఉపాధి హామీకి ముసుగు తొలగించిన ఉప ముఖ్యమంత్రి

అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో

2006లో దేశ వ్యాపిత కూలీలపోరాట ఫలితంగా వచ్చినదేపనిహక్కు, దానినికాస్తర్తాస్రట ప్రభుత్వాలు, ఎక్కడికక్కడ వారి ఇష్టానుసారంగా పథకంగా మార్చేసుకుని, కూలీ కడుపులు కొడుతున్నారని వైఎస్ఆర్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.రమణ పేర్కొన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఆ కాస్త ముసుగు తీసేసి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేడు నిర్వహించిన గ్రామ సభల ద్వారా ఉపాధిహామీలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేస్తామన్న పేరు మీద ఉపాధిపనులను కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రయత్నం చేశారు. 2006లో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధిహామీ చట్టం కాస్త ఆ తరువాత, కాంట్రాక్టు పథకంగా మార్చేశారు. ఈ చట్టంలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని 60:40 నిష్పత్తి అనగా 60 శాతం కూలీపనులు 40 శాతం మెటీరియల్‌గా నిర్ణయిస్తే ఆ తరువాత మండలాన్ని, జిల్లాలను యూనిట్‌గా తీసుకోవడం వల్ల కూలీల శాతంపదికి పడిపోయింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి నాయకత్వంలో నేడు నిర్వహించిన గ్రామ సభల సందర్భంగా సిమెంట్ రోడ్లు, సిమెంట్ క ఆలువలు, తారు రోడ్లు, మెటల్ రోడ్లు అనగా నూరు శాతం మెటీరియల్ పనులను గుర్తించాలని ఆదేశాలు జారీ చేయడం వల్ల రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకున్నారు. అంటే 90:10 శాతంగా ఆ పథకం మారిపోతున్నది. తద్వారా ఈ పథకం పూర్తిగా కాంట్రాక్టుల పరం చేస్తారన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో వలసలు తిరిగి ప్రారంభ మవుతాయి, వలసలను ఆపడం కోసం తీసుకొచ్చిన ఈ పథకాన్ని వలసలను ప్రోత్సహించే పథకంగా తయారు చేస్తున్నారు. తద్వారా కూలీల బతుకులు ఛిద్రమవుతాయి. ఈ పథకం గురించి బాగా తెలిసినా నాదెండ్ల మనోహర్ కూడా వంత పాడటం విశేషం. పోరాడి తెచ్చుకున్న కూలీలే తిరుగుపోరుబాట పట్టాల్సిన పరిస్థితి నెలకొంటోందని కెవి.రమణ పేర్కొన్నారు.

హెచ్‌ఓడి జనరల్ సర్జన్ డాక్టర్ మురళీ కృష్ణకు ఘన సన్మానం

శింగనమల, ఆగస్టు 23 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ హెచ్‌ఓడి జనరల్ సర్జన్ మురళీ కృష్ణ పదవి విరమణ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ప్రస్తుత హెచ్‌ఓడి జనరల్ సర్జన్ రామస్వామి నాయక్, ఏపిజిబిఎ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనరల్ సర్జన్ రమణనాయక్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 25 సంవత్సరాలు వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి పదవీ విరమణ నేడు చేస్తున్నారని మృదుస్వభావి, తోటి ఉద్యోగులను కలుపుకుని పోయే స్వభావం, ఆయనకు ఉందని ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ జీవి తంలో పదవీ విరమణ తప్పని సరి అని ఇక నుంచి ఆరోగ్యంపై శ్రద్ధ వహి స్తూ తన కుటుంబ సభ్య లతో కలిసి సంతోషంగా జీవి ంచాలని వారు కో రారు. ఈ కార్యక్రమంలో జన రల్ సర్జన్ డిపార్ట్‌మె ంటల్ అసోషియేషన్ ప్రొఫెసర్లు డాక్టర్ శివశంకర్, డా.నారాయణ, డా.రమా బా యి, డా.విజయలక్ష్మి, డా.ఉ జ్జినేశ్వరి, అసిస్టెంట్ ప్రొఫె సర్లు, పిజి.స్టాఫ్ పాల్గొన్నారు.

స్నేహితుని కూతురు వివాహానికి హాజరైన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

శింగనమల, ఆగస్టు 23 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలం దేవరకొండ గాయత్రి కళ్యాణ మండపంలో తన స్నేహితునాయినవారిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ కూతురు వివాహానికి మడకశిర ఎమ్మెల్యే రాజు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు శ్రీరాములు, నాగేంద్ర, నాగరాజు, నక్కా శ్రీనివాసులు, ఎంపిటిసి రఘు, గంగరాజు, ఓబులేసు, రామకృష్ణ, భాస్కర్‌లు హాజరయ్యారు.

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

రెండవ రోజుకు చేరుకున్న సత్యసాయి కార్మికుల సమ్మె

బుక్కరాయసముద్రం, ఆగస్టు 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ప్రజల దాహార్థని తీరుస్తున్న శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టులో పనిచేస్తున్న 532 మంది కార్మికులు చేస్తున్న సమ్మె శుక్ర వారం శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు ఎదుట చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగ కార్మిక సంఘం నాయకులు కె.రాఘు వేంద్రచారి మాట్లడుతూ జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్టు ద్వారా 600 గ్రామాలకు మంచినీటి సరఫరా చేస్తున్న కార్మికులకు గత 6 నెలలను ండి వేఏతనాలు చెల్లించడంలేదు. వేతనాలు చెల్లించాలని సంబం దిత బోర్డు అదికారులు, జిల్లా కలెక్టర్, ఆర్థిక శాఖ మంత్రి, మిగత ప్రజాప్రతి నిదులకు విన్నవించినా మా సమస్య పరిష్కారం కాలేదు, సమ్మె చేయడం వలన 600 గ్రామాలకు తాగునీరు నిలిచి పోయింది. ఇప్పటికైయినా అదికా రులు చొరవ చూపి బకాయివేతనాలను చెల్లించాలని కోరడమైనది. ఈ కార్యక్ర మంలో కార్మికులు రాఘవేంద్రచారి తోపాటు లక్ష్మన్న, కిష్టప్ప, విశ్వ రూప, నాగరాజు, పెద్దనల్లప్ప, నారాయణ, నరహరి, భాస్కర్‌రెడ్డి, సాగర్, విశ్వనాథ్, పోతలయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొన్న శ్రీ సత్యసాయి ప్రాజెక్టు కార్మికులు

జిల్లా కోర్టు ప్రాంగనమును సందర్శించిన శ్రీ చైతన్య విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

- శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అనంత పురం శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజి ఎం సుబ్బారారెడ్డి లాధ్వ ర్యంలో సివిల్స్ బ్యాచ్ విద్యా ర్థులు శుక్రవారం మొదటి ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్‌లో భాగంగా నగరంలోని జిల్లా కోర్టు ప్రాంగనమును సందర్శించారు. ఏటిపి బార్ అసోషి యేషన్ ప్రెసిడెంట్ పి.గురుప్రసాద్ సహకారంతో, జిల్లా జడి జ శ్రీనివాసులు అను మతితో కోర్టు హాలులోకి కోర్టు ప్రోసీడింగ్స్‌ను ప్రత్యక్షంగా వీక్షించడానికి విద్యార్థులకు అవకాశము కలిగించారు. ఇందులో భాగంగా స్పెషల్ మేజిస్ట్రేట్, అడ్వకేట్స్ లీగల్ అవేర్‌నెస్ కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిత, ఎస్.బ్యాచ్ ఇన్‌చార్జ్ ఈశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో శ్రీ చైతన్య విద్యార్థులు

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పై గ్రామసభలు

గ్రామసభలో పాల్గొన్న ప్రజాప్రతినిదులు

బుక్కరాయసముద్రం, ఆగస్టు 23 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మం డల పరిదిలోని 19 గ్రామ పం చాయితీల్లో శుక్రవారం పం చా యితీ సర్పంచులు, జిల్లా పరి షత్ ముఖ్య కార్యనిర్వహణా ధికారి ఓబులమ్మ, ఎంపీపీ దాసరి సునీత అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకం లో భాగంగా 2024 =25 సంవత్సరంలో చేపట్టబోయే పనులగురి ంచి అన్ని శాఖల అదికారుల సమన్వయంలో రాబోయే కొద్ది సంవత్సరాల్లో సుస్థిరమైన పంచాయితీలుగా 4 అజెండా అంశాలను ప్రజలతో చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ తేజోత్స్న, సర్పంచు పార్వతి, ఈఓఆర్డి దామోదరమ్మ వివిద శాఖల అదికారులు ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశం కొరకు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సింగల్ మేజర్ ఆనర్స్ డిగ్రీ కోర్సులకు సంబంధించిన కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నా లజీ, మైక్రోబయాలజీ, జువాలజీ, న్యూట్రిషన్, బిబిఎ, బిబిఎ బిజినెస్ అనలిటిక్స్, బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్, బికాం అకౌంటింగ్, ప్రోగ్రాంలలో మొదటి సంవత్సరానికి మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశము కోరువారు కళాశాలలోని హెల్ప్‌డెస్క్‌ను లేదా తెలుపబడిన ఫోన్ నెంబర్లను 996664 4080, 8297531541 సంప్రదించవలెనని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

మిరప సాగులో లాభాలు..

- గ్రేసియాతో శుద్ధి చేసిన మొలకలు ఆరోగ్యకరం..
- నర్సరీ యజమానులకు మరింత ప్రయోజనం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త

సుగంధ ద్రవ్యాల ఎగుమతుల్లో 42 శాతంతో మిరప పంటలు దేశ రైతుల అభ్యున్నతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయినప్పటికీ, విజయవంతమైన మిరప సాగు యొక్క పునాది ఆరోగ్యకరమైన మొలకల మీద ఆధారపడి ఉంటుంది. ఇది అతి తక్కువ ఖర్చుతో కూడుకున్న మార్పిడికి దారి తీస్తుంది. మిరప పరిశ్రమలో, విజయం అనేది నారు నాణ్యతతో ప్రారంభమవుతుంది. గ్రేషియాతో శుద్ధి చేసిన మొలకలు ఆరోగ్యంగా ఉంటాయి. నర్సరీ యజమానులకు మరింత వ్యాపారం జరిగేందుకు ఇది తోడ్పడుతుంది. ఎందుకంటే రైతులు వారి నుండి కొనుగోలు చేస్తారని గోద్రెజ్ ఆగ్రో వెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ రాజవేలు ఎన్‌కె అన్నారు. నర్సరీ యజమానులు తమనారును తొలి దశల నుంచి రక్షించేలా చూసుకోవచ్చు. ఇది పంట నాణ్యతను మెరుగుపరుస్తుంది. తర్వాత దిద్దుబాటు చర్యల అవసరాన్ని తగ్గించును అన్నారు.

ప్రతిరైతు సాగు చేసిన పంటను ఈ క్రాప్ చేసుకోవాలి - జేడిఏ సుబ్బారావు

కదిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త

ప్రతి రైతు తాను సాగు చేసిన పంటను ఈ పంట నమోదు చేసుకోవాలని సత్యసాయి జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం కదిరి రూరల్ మండలంలోని ఎగువపల్లి గ్రామంలో పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేడిఏ సుబ్బారావు మాట్లాడుతూ.. రైతులు సాగు చేసినపంటలను ఈ క్రాప్ చేసుకోవాలని, ఇలా చేసుకుంటనే ప్రభుత్వంనుంచి వచ్చే పథకాలు అందుతాయన్నారు. సిబ్బంది పొలాలకు వెళ్లి అర్హులైన ప్రతి రైతు తాము సాగు చేసిన పంటను నమోదు చేయించుకోవాలన్నారు. జేడిఏతో పాటు ఏడిఏ సత్యనారాయణ, స్థానిక వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి, విహెచ్ఏ ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

పంట నమోదును తనిఖీ చేస్తున్న జేడిఏ సుబ్బారావు

అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్‌గా పదోన్నతి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పెద్దపప్పూరు బిసి హాస్టల్ వార్డెన్‌గా పని చేస్తున్న డి.వెంకటేశ్వర్లకు అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్‌గా పదోన్నతి కల్పిస్తూ ధర్మవరం ఏబిసిడబ్ల్యూఓగా బదిలీ చేస్తూ ఆ శాఖ ఉన్నతాధికారి రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతిని మర్యాద పూర్వకంగా కలిసి ధర్మవరం ఏబిసిడబ్ల్యూఓగా బాధ్యతలు స్వీకరించారు. నూతన ఏబిసిడబ్ల్యూఓకు పలువురు ఏబిసిడబ్ల్యూఓలు, హాస్టల్‌వార్డెన్లు, బిసి సంక్షేమశాఖ ఉద్యోగులు, పాత్రికేయులు శుభాకాంక్షలు తెలియజేశారు.



డి.వెంకటేశ్వర్లు

సమస్యలు లేని గ్రామాలను తీర్చిదిద్దేడమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రజలు గ్రామసభల్లో సమస్యలను తెలియచేయాలి - జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించి సమస్యలు లేని స్వర్ణ గ్రామాల అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రజలు మీ సమస్యలను గ్రామసభల్లో తెలియచేయాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ అన్నారు. గార్లదిన్నె మండలం పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి కాలనీలకు సంబంధించి స్మశానవాటికదారులు, వాటి పునరుద్ధరణ, సిసి రోడ్లు, వయోవృద్ధాప్య పెన్షన్లు, నూతన రేషన్‌కార్డులు, వీధిదీపాలు, గృహ నివాసాల మధ్యలో చెత్తను తీసివేయాలన్నారు. నీటి కొళాయిలు వలు సమస్యలకు సంబంధించి చర్చించి గ్రామసభ ఆమోదం కోరుతూ పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామసభల్లో కొంత మంది మాత్రమే సమస్యలను చెప్పారని మిగిలిన వారు మాట్లాడడంలేదని ఇంకా చెప్పని వారు చెప్పలేని వారు ప్రతి సోమవారం మండల స్థాయిలో గ్రీవెన్స్ నిర్వహిస్తారన్నారు. అందులో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మండల స్థాయిలో సమస్యలు పరిష్కరించలేని సమయంలో జిల్లా స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రతి సోమవారం నిర్వహిస్తారని, అందులో తెలుపుకోవచ్చన్నారు. పెద్ద సమస్య ఏదైనా వుంటే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామ న్నారు. ఇలాంటి అవకాశాలను గ్రామస్తులు వినియోగించుకోవాలన్నారు. ప్రజలు కలిసి గ్రామాభివృద్ధికి సమిష్టి కావాలన్నారు. ప్రతి ఒక్కరూ సాజామిక స్పృహతో గ్రామ స్వరాజ్య స్థాపనకు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ బి.వినూత్న, సర్పంచు సుబ్బమ్మ, డిపిఒ ప్రభాకర్‌రావు, ఫిష్ రిష్ డిడి శ్రీనివాస్ నాయక్, తహశీల్దార్ ఈర మ్మ, ఇఒఆర్‌డి వెంకటల క్ష్మ మ్మ, జెడ్‌పిటిసి గుర్రం ఆది నాయుడు, మండల కన్వీనర్ పాండు, పం చాయతీ సెక్రటరీ రవిశంక ర్, గ్రామ సచివాలయం సిబ్బ ంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

పంచాయతీల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయండి - ఎంపిడిఒ

గ్రామసభలో మాట్లాడుతున్న ఎపిఒ

మాట్లాడుతున్న సర్పంచు రామాంజులరెడ్డి

యల్లనూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని ఎంపిడిఒ వీర్రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఎంపిడిఒ మండలంలోని 85 నిట్టూరు గ్రామంలోని గ్రామసభకు హాజరయ్యారు. అలాగే ఆయా పంచాయతీల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలను ఏర్పాటు చేశారు. తిరుమలాపురంలో సర్పంచు రామాంజులరెడ్డి, వేములపల్లిలో సర్పంచు అశోక్‌కుమార్‌రెడ్డి పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో మురుగునీరు, ఘరవ్యర్థాల నిర్వహణ, వీధిదీపాలు, సిమెంట్ రహదారులు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, మండల కేంద్రాలకు లింకు రోడ్డు ఇంకు గుంతలు పశువుల పెంపకంలో షెడ్ల నిర్మా ణానికి తదితర వాటిపై చర్చించారు. యల్లనూరు గ్రామసభలో తహశీల్దార్ నాగరాజు, సర్పంచు పెద్దఓబులమ్మ, మండల కన్వీనర్ దొడ్లో రామాం జినేయలు, మాజీ జెడ్‌పిటిసి కొత్తమిద్దె రమణ, ఎపిఒ షబ్బీర్‌బాషు, ఎంపిటిసి తిమోతి, పంచాయతీ కార్యదర్శి గీత, ఎఎన్ఎం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాజరాజేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మ వారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం మూడవ శుక్రవారం పురస్కరి ంచుకుని ఉదయం అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నం దు స్వామి, రామకృష్ణశర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పహారాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

ఎమ్మెల్యే కందికుంటను మర్యాద పూర్వకంగా కలిసిన రూరల్ సిఐ

కదిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను కదిరి రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగాకలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రూరల్ సర్కిల్ పరిధిలో గంజాయి, పేకాట, మట్కా, అసాంఘీక కార్యకలాపాలకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యేకు మొక్కను అందజేస్తున్న సిఐ నాగేంద్ర

ఘనంగా ఆంధ్రకేసరి జయంతి వేడుకలు

కదిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాంశాల కరస్పాం డెంట్ మోమిన్ సలీమ్ బాషా ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి మోమిన్ సలీమ్ బాషా పాఠశాల సిబ్బంది పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మోమిన్‌సలీమ్ బాషా మాట్లాడుతూ.. టంగుటూరి ప్రకాశం పంతులు ఒక సామాన్య పేద కుటుంబంలో జన్మించారని భారత స్వాతంత్ర్య పోరాటంలోపాల్గొని బ్రిటీష్‌వారితో పోరాడిన మహానీయులని కొనియాడారు. మన ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా విధులు నిర్వహించిన ఒక గొప్ప సంగ సంస్కర్త అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న పాఠశాలకరస్పాండెంట్ సలీమ్ బాషా

ఘనంగా శ్రీవరలక్ష్మివత్రం

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

పట్టణంలోని అంబాభవాని దేవాలయంలో శుక్రవారం శ్రీవరలక్ష్మవ్రతాన్ని ఘనంగా నిర్వహిం చారు. శ్రావణమాసం మూడవ శుక్ర వారం పురస్కరించుకుని స్వకుల సమాజం ఆధ్వర్యంలో శ్రీవరలక్ష్మివ్రతాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా మండలి సభ్యులు, మహిళలు అమ్మవారికి కుంకుమా ర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి గీతాలాపన పారాయణం చేశారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వకులసాలి రాష్ట్ర అధ్యక్షులు కాంబ్లె నాగేష్, తాడిపత్రి స్వకులశాలి సమాజం అధ్యక్షులు చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షు రాలు మంజులవాణి, శారదాబాయి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా రామిరెడ్డిగారి పవిత్ర W/o ఒంటెద్దు మహేశ్వరరెడ్డి. D.No.2-37 గండ్లూరు గ్రామం రైల్వే కొండాపురం మండలం. 515464.నందు నివసిస్తున్న రామిరెడ్డి గారి పవిత్ర తన ఆస్థిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఇ షెడ్యూల్డ్ స్థిరాస్తి పైన ఎవరికైనా ఎటువంటి క్రెములు, ఆక్షేపణలు ఉన్నయెడల నేటి నుంటి ఏడు రోజుల లోపు క్రింది చిరానామాను సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
holder name : RAMIREDDY GARI PAVITRA.
SY.NO.716-B,717-A,717-C,718-A2,718-B,728,729 this property situate in Yadiki Mandal with the following particular
DOC.NO.1663/2023.Total Area 4.26 cents
EAST: 145 నంబరుగల ప్లాటు
SOUTH: 147 నంబరుగల ప్లాటు
WEST:- 40 అడుగుల రోడ్డు
NORTH: 149 నంబరు గల ప్లాటు

C.RAMESHNATHA REDDY (Advocate) Tadipatri

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మిషన్ కాంతమ్మ W/o మిషన్ పరమేశ్వర. D.No. C H 395 చామలూరు 516474.నందు నివసిస్తున్న మిషన్ కాంతమ్మ తన ఆస్థిని తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ నందు వారు ప్రాపర్టీని తాకట్టు పెడుతున్నారు. ఇ షెడ్యూల్డ్ స్థిరాస్తి పైన ఎవరికైనా ఎటువంటి క్రెములు, ఆక్షేపణలు ఉన్నయెడల నేటి నుంటి ఏడు రోజుల లోపు క్రింది చిరానామాను సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
holder name : MISHAN KANTHAMMA.
SY.NO.791. this property situate in TADIPATRI Mandal with the following particular
DOC.NO.10371/2023.Total Area 58.755 Sq yards.
EAST: పబ్లిక్ రోడ్డు
SOUTH: జయలక్ష్మి ఇల్లు
WEST:- B D ఎస్.రామస్వామి గారి ఇల్లు
NORTH: రంగనాయకులు ఇల్లు మరియు స్థలం

C.RAMESHNATHA REDDY (Advocate) Tadipatri

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

యల్లనూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శుక్రవారం ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్య సమరయోధులని ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి అని, నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యా రన్నారు. ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం పంతులు ఒకరన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారన్నారు. మద్రాసులో సైమన్ కమీషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి పేరు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ప్రకాష్‌రెడ్డి, బాలబాలికలు, పాఠకులు పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా గ్రామసభలు - ఎంపిడిఒ

యాడికి, ఆగస్టు 23 ప్రభాతవార్త

మండలంలోని 14 పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం ఆయా పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సచివాలయాల్లో గ్రామ సభలు నిర్వహిం చారు. ఉపాధి హామీ పథక లో భాగంగా కూలీల హక్కుల గురించి అవగాహన కల్పించారు. మంజూరైన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనుల గురించి వివరించారు. అనంతరం కొత్త పనుల గుర్తింపు, పరిపాలన మంజూరు కొరకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపుట, తదితర వివరాలను కూలీలకు అధికారులు తెలియచే శారు. ఈ గ్రామసభల్లో ఎంపిడిఒ లక్ష్మినారాయణ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, సచివాలయం ఉద్యోగులు, ఉపాధి హామీ కూలీలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపిడిఒ లక్ష్మినారాయణ

వివాహవేడులకు హాజరైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి, సత్యసాయి, ఎఎన్ ఆర్, తదితర ఫంక్షన్‌హా ళ

04ATP23_04ATP23.qxd 23-08-2024 PM 10:55 Page 1

గ్రామీణ అభివృద్ధితోనే దేశ రాష్ట్ర అభివృద్ధి ముడిపడింది - ఎమ్మెల్యే రాజు

గ్రామ సభ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలకు శ్రీమంతంలో పాల్గొని వారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

.గ్రామీణ అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి దేశాభివృద్ధి ముడిపడి ఉంటుందని ఎమ్మెల్యే రాజు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లుమరి గ్రామం గ్రామ సభ సమావేశంలో ఎమ్మెల్యే రా జు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలు మా దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తా మని ఆయన తెలిపారు. కల్లుమరి గ్రామ పంచాయితీ ప్రజలకు 300 గృహాలను ఏర్పాటు చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. చం ద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు నెలల్లోని గ్రామ స్వరాజ్యం వచ్చిందని కేంద్రం సహకారంతో తొ మ్మిదివేల తొమ్మిది వందల కోట్ల రూపాయలు గ్రామీణ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఇలాంటి గ్రామ సభలు పెట్టి ఐదు సం వత్సరాలైందని గత ప్రభుత్వంలో గ్రామ సభలను నిర్వీర్యం చేసిన ఘనత వైకాపా అధినేత జగన్‌కి దక్కిందన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరా జ్యమే దేశ పురోగతికి సహకా రం అవుతుందన్న తలంపుతో అదే బాటలో కూటమి ప్రభుత్వం గ్రామ సభల ద్వారా నిర్వీర్యమైన గ్రామాలను అభివృద్ధి లక్ష్యంగా చేసు కొని గ్రామసభలు నిర్వహిస్తుండడం, చారిత్రా త్మక ంగా నిలిచిపోతుందన్నారు. కల్లుమర్రి ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఇద్దరు ఏఎన్ఎంలను విధులకు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పశువుల ఆసుపత్రిని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా మీగ్రామానికి కావాల్సి నటువంటి ప్రతి రూపాయి వచ్చే విధంగా చూస్తానన్నారు. అనంతరం స్త్రీ శి శు సంక్షేమ శాఖ పిడి నాగమల్లేశ్వరి ఆధ్వర్యంలో గర్భవతులకు శ్రీ మంత కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు పాల్గొని వారిని ఆశీర్వదించి పౌష్టి కాహారం వినియోగ నిమిత్తం అయ్యే 8 మంది గర్భిణీ స్త్రీలకు ఒక్కొక్కరికి ఎమ్మెల్యే తన స్వహస్తాలతో కొంత సొంత డబ్బులను వారికి అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, సీనియర్ నాయకులు గుం డుమల కిష్టప్ప, ఎంపిడిఓ సోనీబాయ్, వెటర్నరీ ఏడి, ఏపిడి లక్ష్మి నా రాయణ, అన్ని శాఖల అధికారులు, సర్పంచు నాగరాజు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

గార్లదిన్నె తహశీల్దారు కార్యాలయాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్

ఇన్‌చార్జ్ కలెక్టర్ తనిఖీ చేస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో

గార్లదిన్నె తహశీల్దారు కార్యాలయాన్ని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ.. రికార్డు రూము పరిశీలించి, ఒక రిజిస్టర్‌ను మెయింటైన్ చేయాలని, అందులో రికార్డు రూమ్‌లో ప్రవేశించే వారి పేరు, హోదా, విషయము, టైమింగ్ అందులో పొందుపర్చాలని, రికార్డు రూమ్‌కి సంబంధించిన తాళాలను బాధ్యత కల అధికారి వద్ద ఉంచాలని తహశీల్దారు ఈరమ్మకు ఆదేశించారు. సిసి కెమెరాలు అనునిత్యం పని చేసే విధంగా చూసుకోవాలని, రికార్డు రూమ్‌కి సంబంధించి కిటికీలు, వర్షం పడితే పైనుంచి నీరు రాకుండా రికార్డులు పాడవకుండా సరైన జాగ్రత్తలు తీసుకో వాలన్నారు. కార్యాలయం సిబ్బందితో మాట్లాడుతూ.. కార్యాలయ మునకు వచ్చే వారి సమస్యలు పరి ష్కరించే విధంగా నడుచుకోవాలని అలాగే మీకు ఏదైనా సమస్య ఉంటే తెలు పమని కోరారు. అనంతరం గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఎంత మంది రోగులు వస్తున్నారని, ఏ విధమైన టెస్టులు చేస్తున్నా రని, ఎన్ని రకాల మందులు ఉన్నాయి. సరిపడా మందులు ఉన్నాయా.. మందుల కొరత వస్తే ఏ విధమైన చర్యలు తీసుకుం టారని ఈ ఆసు పత్రిలో ఎన్ని డెలివరీ కేసులు, అత్యవసర కేసులు వస్తున్నాయని తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధజలో ఎంత మంది ఆర్ఎంపీ డాక్టర్లు ఉన్నారని, ఆర్ఎ ంపి డాక్టర్లతో ఒక సమావేశ: ఏర్పాటు చేయాలని, ఆర్ఎంపీలతో మీటింగ్ పెట్టుకుని వాళ్లు ఐవి ఫ్లూయిడ్స్ ఇంజక్షన్స్, స్టీరియడ్స్ ఇవ్వకుండా అలాగే అబార్షన్స్ కండక్ట్ చేయకుండా గైడ్ లైన్స్ ఇవ్వాలని, హెచ్‌డిఎస్ కమిటీ మీటింగులు పెట్టుకోవాలని, హెచ్ డబ్ల్యూసిఎస్ ఎప్పుడు పేషంట్లకి అం దుబాటులో ఉండాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజల ను మరింత మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో గార్ల దిన్నె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి, డాక్టర్ మంజుల, డా.హనీష, పిహెచ్‌సి స్టాఫ్ పాల్గొన్నారు.

గ్రామసమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

లేపాక్షి గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

గ్రామసభలకు హాజరైన ప్రజల

లేపాక్షి, ఆగస్టు 23 ప్రభాతవార్త

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి పర్చడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొ న్నారు. శుక్ర వారం మండల కేంద్రమైన లేపాక్షిలోని గ్రామ సచివా లయం ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామసభలో ప్రజల నుండి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్క రించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించేందుకు శ్రీకారం చుట్టడం జరిగిం దన్నారు. ప్రధానంగా గ్రామాల్లో మరుగుదొడ్లు, విద్యుత్, కుళా యిలు, వంటగ్యాస్ కనెక్షన్లు, మురుగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధిదీ పాలు, సిసి రోడ్లు గ్రామాల్లో నిర్మాణం, మండల కేంద్రానికి లింకు రోడ్లు, ఇంకుడు గుంతలు, పంట గుంతల నిర్మాణం, ఉద్యానవనం, ట్టు పరిశ్రమ, అభివృద్ధికి సదుపాయాలు, పశువుల పెంపకం షెడ్లు నిర్మాణానికి అవస్రమైన విషయాలపై ఈ సభలో చర్చించడం జరిగిందన్నారు. ఈ అంశాలను చర్చించి గ్రామ వికాసం దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రజలు చేయి చేయి కలిపి గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి పనులు కావాలన్నా గ్రామ సర్పంచు అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సర్పంచు ఆధ్వర్యంలోని స భ్యుల ఆమోదంతో గ్రామాల అభివృద్ధి చేయడానికి తీర్మానిం చుకుని నివేది కలు పంపితే ఎంపిడిఒ ద్వారా జెడ్‌పి కార్యా లయానికి, కలెక్టర్‌కు నివేదికలు అందచే యాలన్నారు. గ్రామస్తులతో కలెక్టర్ సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా లేపాక్షి సంతలో సామూహిక మరుగు దొడ్ల నిర్మాణ పనులు, గొంగటిపల్లిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగ న్‌వాడి భవనాన్ని నిర్మి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఆదినారాయ ణ, టిడిపి మం డల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, ఎం పిడిఒ నరసింహనాయుడు, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, డ్వామా పిడి విజ యేరప్ర సాద్, పశుసంవర్థకశాఖ అధికారి రామమోహన్‌రావు, సురేష్‌కుమార్, చంద్ర మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నుంచి అనంతకు అదనంగా సాగునీటిని అందించాలి

- 100 శాతం సబ్సిడితో విత్తనాలు ఎరువులు రైతులు అందించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో

.తుంగభద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు అదనంగా సాగునీటిని అందించాలని, నూరు శాతం సబ్సిడితో ప్రత్యామ్నాయ పంటలకు సాగుకు విత్తనాలు, ఎరువులు అందించాలని సిపిఐ రా ష్ట్ర కార్యదరి ్శ వర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జగదీష్‌తోపాటు జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శిలు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 105 టిఎంసీల సామర్థ్యంతో వున్న సమయంలో నీటి ఒత్తిడి కారణంగా కొట్టుకుపోయిన రేటును సీనియర్ ఇంజినీర్ కనకయ్యనాయుడు సారధ్యంలో సాగునీరు వృథాకాకుండా నివారించినందుకు సిపిఐ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి నిపుణుల సేవలను మన రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవడం మంచిదేనన్నారు. వచ్చే సాగు, తాగునీటి హెచ్ఎల్‌సి కాలువను రాష్ట్ర సరిహద్దుల్లో ఆధునికరించేందుకు ప్రభుత్వం ఐదు వందల కోట్ల నిధులను మంజూరు చేయాలని జదీష్ డిమాండ్ చేశారు. హెచ్ఎల్‌సి కెనాల్ పిచ్చి మొక్కలతో చాలా భాగం పూడిపోయిందని, దీంతో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. దీంతో రాష్ట్ర రైతాంగానికి వచ్చే సాగునీరు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి హెచ్ఎల్‌సి కెనాల్ పూడికతీతలు చేపట్టి కనీసం 4వేల క్యూసెకుఉక్లు ప్రవహించే విధంగా కెనాల్ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తుంగభద్ర డ్యామ్‌లో సుమారు 105 టీఎంసీల నీరు ఉన్నప్పుడు కొట్టుకుపోయిన 19 వ గేట్‌కు స్టాఫ్‌లాగ్ అమర్చడం కన్నయ్యనాయుడుని, ఇంజినీరింగ్ నిపుణుల బృందాన్ని జగదీష్ అభినందించారు.

ఇరు రాష్ట్రాల రైతాంగాన్ని కరువులోకి నెట్టకుండా రైతుల ఆశలు ఆవిరి కాకుండా చేసిన కన్నయ్యనాయుడుని ప్రభుత్వం జలవనరుల సలహాదారునిగా నియమించడం పట్ల ఆయన స్వాగతిస్తూ, తుంగభద్ర డ్యామ్ బోర్డు కూడా కన్నయ్యనాయుడు సేవలు అవసరమని, కర్ణాటక, ఆంధ్ర ఇతర రాష్ట్రాలు ఆయన సేవలను, సలహాలను ఉ పయోగించుకోవాలని జగదీష్ సూచించారు. 2023లో సిపిఎం తుంగభద్ర డ్యామ్ ఎత్తు 1 అడుగు పెంచారని, తద్వారా 10 నుంచి 15 టీఎంసీల నీటి విస్తీర్ణం పెరిగిందని, ఆ విరవాలు బోర్డు వెల్లడించి, ఆంధ్రకు రావాల్సి న నీటి వాటాకు అణుగుణంగా పంటకాల సామర్థ్యం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఆనంతకు అదనపు నీటిని కేటాయించాలి : 2023లో సీఎంసి అనుమతితో తుంగభద్ర జలాశయం 1633 అడుగులు నుంచి 1 అడుగు పెంచారని, దీంతో డ్యామ్ సామర్థ్యం 1634 అడుగులు పెరిగిందని, ఒక అడుగు పెరగడంతో జలాశయం నీటి మట్టం 10 నుంచి 15 టీఎంసీల నీరు పెరుగుతుందన్నారు. నీటి సామర్థ్యం పెరిగిన టీఎంసీల అనుగుణంగా ఆంధ్రకు రావాల్సిన నీటి వాటాలు కూడా పెరుగుతాయని బోర్డు అధికారులు వాటిని అమలులోకి తీసుకుని నీటిని వాటా పెంచాలని జగదీష్ కోరారు. కర్ణాటక ప్రభుత్వ తుంగభద్రా డ్యాం నీటి మట్టాన్ని అడుగు పెంచిన విషయాన్ని గోప్యంగా పెట్టడం న్యాయ పద్ధతులను కాదన్నారు. తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే ప్రధాన కాలువ (హెచ్ఎల్‌సి)ను రాష్ట్ర సరిహద్దుల్లో నీటి ప్రవాహం కేవలం 1500 క్యూసెక్కుల కూడా రావట్లేదన్నారు. కాలువ మొత్తం మన రాష్ట్ర సరిహద్దుల్లో పూడిపోయిందని, దీంతో నీటి వేగానికి సమ స్యగా మారిందన్నారు. కెనాల్ ఆధునీకరణ చేసి ఉంటే పిఏబిఆర్, ఎంపిఆర్ డ్యాంలు నీటి నిల్వ చేసుకొని ఉంటే తాగునీటి, సాగునీటి సమస్య ఉండేదికాదన్నారు. ఇప్పుడు కొత్త కూటమి ప్రభుత్వం నేటి ప్రాజెక్టుల పట్ల దృష్టి సారిస్తోందని, సిఎం చంద్రబాబు అనంత కరువు జిల్లా గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. కరువు జిల్లా అనంత లో గత ఏడాది ఖరీఫ్‌లో 8 లక్షల 66 వేల 800 ఎకరాలు పంట సాగు చేశారని, ఈ ఏడాది కేవలం 60 శాతం మాత్రమే సాగు చేశారని, 2,98,600 హెక్టార్లు లక్షల సుమారు 40 శాతం మాత్రమే సాగు చేయలేదన్నారు. ఖరీఫ్‌లో 3.46 హెక్టార్లు మాత్రం సాగు అంటే సాగు చేశారని తమ దృష్టి వచ్చిందన్నారు. ఖరీఫ్‌లో 3.46 హెక్టార్లు మాత్రమే సాగు ఉంటే సాగు చేశారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో 40 శాతం పంట వేయలేదన్నారు. వేసిన 60 శాతం పంట కూడా వర్షాలు సకాలంలో కురువకపోవడంతో పంట నష్టపోయారన్నారు. దీంతో రైతాంగం అన్నీ విధాలా నష్టపోతున్నారని, వారికి ప్రత్యామ్నాయంగా పంటసాగుకు, విత్తనాలు, ఎరువులు వంద శాతం సబ్సిడితో అందజేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని జగదీష్ కోరారు. అదే విధంగా రైతులకు రుణమాఫీ చేసి కరువు జిల్లా అనంత రైతులను ఆదుకోవానలి సిపిఐ ద్వావరా జగదీష్‌కోరారు.

గత ప్రభుత్వ పాలనపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

- ఏపి బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి ద్వారా 40 లక్షల రుణాలు

- లబ్దిదారులకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మెగా చెక్‌ను అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం అర్బన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

జగన్ పాలనలో రాజకీయ నిరుద్యోగులను కార్పోరేషన్లకు చైర్మన్లు చేసి వాటిని నిర్వీర్యం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. శుక్రవారం అనంతపురం నగరంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా లబ్దిదారులకు 40 లక్షల రూపాయల మెగా చెక్కును అందజేశారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణులు హాజరయ్యారు. లబ్దిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవానలి కోరారు. ఈ కా ర్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర ఇశ రాయల్ మురళీ, బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ బిందు, క్యాషి యర్ కరణం, నవ్యశ్రీ ప్రసాద్‌రావు, రాఘవేంద్ర రావు, విశ్వేశ్వర రావు, సం ధ్య, నరసిం హరావు తదిత రులు పాల్గొన్నారు.

మాదాపురం గ్రామంలో గ్రామ సభ

సమస్యలను విని వినతిపత్రం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, ఆగస్టు 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మం డలం, మాదా పురం గ్రామంలో జరిగిన గ్రామ సభకు ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరై అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అదే విధంగా వారి సమస్యలను సానుకూలంగా విని పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులతో మాట్లాడారు. గ్రామ సభలో గుర్తించి తీర్మాణం చేసిన సమస్య ల్ని రాబోవు రోజుల్లో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి పరిష్కరిస్తామని స్థానిక పంచాయితీ వాసు లకు అధికారులతో కలసి హామీ ఇచ్చారు. మాదాపురం గ్రామం లో పలు అవసరాలను గుర్తించారు..

మాదాపురం- నరసంపల్లి, మాదా పురం- బొగ్గ లు దొనగుట్ట, మాదాపురం-యలక్కుంట్ల, మాదాపురం -కొత్త గాది కుంట, మాదాపురం-గుదివాండ్లపల్లి ఈ రోడ్లు నిర్మాణం చేప ట్టాలి, అనంతపురం టౌన్‌కి బస్సు సౌకర్యం, 10 ఎకరాల పొలం ఉన్న రైతులకు కూడా పండ్ల తోటల పెంపకానికి పండ్ల మొక్కలు, స్ప్రింక్లర్లు, డ్రిప్ సౌకర్యం కల్పించాలి, గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్లు నిర్మించాలి, వీధి లైట్లు ఏర్పాటు చేయాలి, స్మశానానికి స్థలం కేటాయిం చాలని కోరారు.

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేద్దాం

- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

మాట్లాడుతున్న టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

అభివృదికి పట్టుకొమ్మలు పల్లెసీమలు అలాంటి పల్లెలు పచ్చగా వున్ననాడే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని సంకల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేద్దామని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ఆమోదం కొరకు శుక్రవారం సుశీలరెడ్డికాలనీలో నిర్వహించిన గ్రామసభలకు ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, బిజెపి అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ లలిత్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖామంత్రి పవన్‌కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ కోసం ప్రతి పంచాయతీకి నిధులు విడుదల చేసి దేశభక్తిని చాటుకున్నారన్నారు. వలసలు నివారించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పని దినాలను కూడా పెంచడం జరిగిందన్నారు. ఆయా గ్రామాల అవసరాలకు తగ్గట్టుగా పనులను గుర్తించి అభివృద్ధి దిశగా పయనించాని అదే సందర్భంలో కూలీల ఆర్థిక స్వావలంబన పొందాలని టిసి వరుణ్ అభిలాషించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయల సీమ ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, జిల్లా కార్యదర్శులు ఇండ్ల కిరణ్‌కుమార్, సిద్ధు, జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, రోళ్ల భాస్కర్, హుస్సేన్, నగర కార్యదర్శి మురళి, నగర సహాయ కార్యదర్శి నెట్టిగంటి హరీష్, నాయకులు ఎంవి శ్రీనివాస్, నజీమ్, విజయరాయల్, ప్రసాద్, మంజు, ప్రవీణ్, జనసే న, టిడిపి, బిజెపి నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మహిళలు పాల్గొన్నారు.

అర్హులందరికీ పదోన్నతులు కల్పిస్తున్నాం.. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

పదోన్నతుల ఉత్తర్వులు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఆగస్టు 23 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ పరిధిలో అర్హులందరికీ పదోన్నతులు కల్పిస్తున్నామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శేషారెడ్డికి శెట్టూరు ఎంపిడిఒ కార్యాలయ ఏఒగా భానురేఖను పెనుకొండ ఎంపిడిఒ ఏఒలుగా పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పరిషత్ జడ్పి కార్యాలయంలోని తన కార్యాలయంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పదోన్నతులు పొందిన పలువురు అధికారులకు ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పదోన్నతులకు నోచుకోని జడ్పి ఉద్యోగులకు పాలక వర్గ హయాంలో అత్యధికంగా పదోన్నతులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అటెండర్ మొదలుకొని సూపరింటెండెంట్ వరకు పదోన్నతులను అర్హత, ప్రతిభ ఆధారంగా, సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా అందించడం జరుగుతోందన్నారు. పదోన్నతి పొందిన ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించి జిల్లా పరిషత్‌కు మంచిపేరు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పి సిఇఒ ఓబులమ్మతోపాటు జడ్పి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, ఆగస్టు 23 ప్రభాతవార్త

గ్రామాల్లో నెలకొన్న ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కారి స్తామని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. రూరల్ పరిధిలోని గన్నెవారిపలి ్లకాలనీలోని నాయిబ్రాహ్మణ కమ్యూనిటీహాల్‌లో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. ప్రస్తుతం అభివృద్ధి పనులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టి ప్రజలకు సుస్థిరపాలన అంది స్తామన్నారు. అదేవిధంగా డ్రైనేజి సమస్యలపై ప్రజలకు ఆయన అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

అన్నదాన కమిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 23 ప్రభాతవార్త

అనంతపురం చెరువుకట్టపై వున్న షిరిడి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న అన్నదాన కమిటీ హాల్ నిర్మాణానికి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నార్పల రమణ, నగేష్‌ప్రసాద్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపన్నులు, కుళాయిపన్నులు, షాప్ బాడుగలు వేగవంతంగా వసూలు చేయాలి

- మున్సిపల్ కమీషనర్ మూర్తి

మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్ మూర్తి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 23 ప్రభాతవార్త

కమీషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం అదనపు కమీషనర్, డిప్యూటి కమీషన్ సంయుక్తంగా రెవెన్యూ విభాగంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, మున్సిపల్ షాపురూముల బాడుగ బకాయిలు వేగవంతంగా వసూలు చేయాలని, ఇది వరకు పన్ను విధించిన భవనాలను గుర్తించి వెంటనే పన్నులు విధించాలని, అలాగే కొత్తూరు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను రెవెన్యూ అధికారులు, రెవెన్యూ సూపరింటెండెంట్ సందర్శించి పారిశుద్ధ్య నిర్వహణ, లైటింగ్, ఇతర సెక్యూరిటీ పరమైన చర్యలు చేపట్టాలని తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి కుంటలు, వంకలు, చెరువుల్లో నీరు నిల్వ వున్న చోట మనుషులతో స్ప్రే చేయలేని ఆయా ప్రాంతాల్లో దోమల నియంత్రణ చేయడానికి శుక్రవారం అనంత పురం లోని సూర్యనగర్ వద్ద గత మరువంకలో వినూ త్నంగా డ్రోన్ ద్వారా దోమ ల వ్యాప్తి చెందకుండా స్ప్రేయింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ పివివిఎస్, ఎంహెచ్ఒ విష్ణు మూర్తి, కార్పోర